ప్రజాశక్తి
శనివారం 17 ఫిబ్రవరి 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



సిద్ధమైన బహిరంగ సభ వేదిక, ఇన్‌సెట్లో నారా చంద్రబాబు నాయుడు (ఫైల్)

చంద్రబాబు సభకు భారీ ఏర్పాట్లు

- నేడు ఇంకొల్లు రానున్న టిడిపి అధినేత
- 'రా కదలిరా' సభ కోసం ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లుకు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు శనివారం రానున్నారు. ఇంకొల్లులో నిర్వహించనున్న 'రా..కదలిరా' సభకు హాజరుకానున్నారు. సభ నిర్వహణకు టిడిపి నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. ఇంకొల్లు- పావులూరు మధ్య ఉన్న పొలాల్లో తారకరామా విజయభేరి సభ పేరుతో ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. 20 ఎకరాలలో భారీ బహిరంగ సభ వేదికను తీర్చిదిద్దారు. మరో 10 ఎకరాలలో విఐపి పార్కింగ్ ఏర్పాటుచేశారు. సభా వేదికకు వచ్చే ప్రాంతాలలో ఏడు చోట్ల పార్కింగ్ ఇచ్చారు. బహిరంగ సభ సమీపంలోనే హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. రా కదిలిరా కార్యక్రమానికి సంబంధించి సభా వేదిక ఏర్పాట్లు శుక్రవారం పూర్తయ్యాయి. దాదాపు లక్షన్నర మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని నాయకులు భావిస్తున్నారు.

గత నాలుగు రోజులుగా సభ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ బాపట్ల ▶ 2లో



ఒంగోలులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాసంఘాలు, రైతుసంఘాల నేతలు




రేపల్లెలో ప్రజాసంఘాల నిరసన

గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

- మండలాల్లో ట్రాక్టర్లు, మోటారుసైకిళ్లతో ర్యాలీలు
- కేంద్ర ప్రభుత్వ సంస్థలను మూసేసి నిరసనలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను నిర సిస్తూ శుక్రవారం నాడు తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విజయవంతంగా జరిగాయి. మండల కేంద్రాల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలను మూయించారు. కార్యకలాపాలు స్తంభించిపోయాయి. అన్ని మండలాల్లో ఎర్రజెండాలు పట్టుకుని కార్మికులు, ఆకుపచ్చ జెండాలు, మెడలో కండువాలతో రైతులు బంద్‌లో పాల్గొన్నారు. నిరసనలతో మండల కేంద్రాలు హోరెత్తాయి. రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లను తీసుకొచ్చి ర్యాలీలు చేపట్టారు. రోడ్లపై ట్రాక్టర్లు బారులు తీరాయి. ప్రజలు వీటిని ఆసక్తిగా చూశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్దఎత్తున బంద్‌లో పాల్గొన్నారు. మండలాల్లో రైతు కార్మికసంఘాల బ్యానర్లు పట్టుకొని ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రదర్శనలు, ర్యాలీలు చేపట్టారు. దర్శిలో బ్యాంకులు, ఎల్ఐసీ, పోస్టల్ టెలికాం తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆఫీసులకు రైతు కార్మిక ప్రజా సంఘాల నేతలు కార్యకర్తలు వెళ్లి తాళాలు వేయించారు. కార్యాలయాలను మూయించారు. నాగులుప్పలపాడు మండలంలో గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ట్రాక్టర్లతో రైతులు ప్రదర్శన చేశారు. చీమకుర్తిలో బైకులు, ట్రాక్టర్లతో ర్యాలీ ▶ 2లో



నాగులుప్పలపాడులో బైక్‌లు, ట్రాక్టర్లతో ర్యాలీ




మార్టూరులో వీధులలో రథోత్సవం

వైభవంగా రథసప్తమి వేడుకలు

- భారీ సంఖ్యలో
- పాల్గొన్న
- భక్తులు

▶ మెయిన్ 6లో



సిఎం జగన్‌తో బాలాజీ

వైసిపి పర్చూరు సమన్వయకర్తగా

యడం బాలాజీ

▶ 4లో



ఇళ్లస్థలాలకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

20న సిఎం జగన్ రాక

- ముఖ్యమంత్రి
- చేతులమీదుగా
- ఇళ్ల పట్టాలు పంపిణీ

▶ 3లో

చంద్రబాబు సభకు భారీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కనిగిరి, సంతమాగులూరు టిడిపి ఇంచార్జులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బిఎన్ విజయకుమార్‌లతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు దగ్గరుండి ప్రాంగణంలో పనులను పర్యవేక్షించారు. చంద్రబాబు సభ మధ్యాహ్నం 3 గంటలకు జరుగనున్న నేపథ్యంలో సభకు వచ్చే టిడిపి కార్యకర్తలు, అభిమానులకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

నేడు 3 గంటలకు సభ

ఇంకొల్లులో జరిగే రా కదలిరా సభకు చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు రానున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఉండవల్లి లోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో చంద్రబాబు బయలుదేరతారు. 2.55కి ఇంకొల్లు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 3.15 నుంచి 4.45 వరకు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 5 గంటలకు తిరిగి ఉండవల్లి బయలుదేరి వెళతారు.

భారీ ఏర్పాట్లు

బాపట్ల పార్లమెంటు చరిత్రలో నిలిచిపోయే రీతిలో సభ విజయవంతం కోసం ఏర్పాట్లు చేసినట్లు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. తెలుగుదేశం మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రజలకు వివరించనున్నారని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా తోపాటు, బాపట్ల జిల్లా పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటారని, వైకాపా అరాచక పాలన అంతమొందించేందుకు ఈ సభే వేదిక కానుందన్నారు. ఈ సభలో ప్రజలు, అభిమానులు అత్యధికంగా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం : మంత్రి

ప్రజాశక్తి-కొండపి

వాలంటీర్ల సేవలు అభినందనీయమని రాష్ట్ర పురపాలక మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. కొండపి, మర్రిపూడి, పొన్నలూరు మండలాల్లో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు శుక్రవారం పురస్కారాలు అందజేశారు. తొలుత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని వినిపించారు. అనంతరం మంత్రి సురేష్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవలందించిన వాలంటీర్లు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. టంగుటూరులో రైల్వే గేటు వద్ద నిరసన తెలిపారు. శింగరాయకొండలో బ్యాంకు ముందు ధర్నా చేశారు. దొనకొండలోనూ బ్యాంకులను మూయించారు. పామూరులోనూ బంద్ నిర్వహించారు. మార్కాపురం, వైపాలెం, పుల్లలచెరువు, దోర్నాల, ముండ్లమూరు, తర్లుపాడు, పామూరు, కొనకొనమిట్ల, పీసీపల్లి, కొత్తపట్నం మండలాల్లోనూ బంద్ జరిగింది. రైతులు, వ్యవసాయ కూలీలు, వివిధ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, స్కీమ్ వర్కర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుసంఘాల నేతలు పలుచోట్ల నాయకత్వం వహించారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో కిసాన్ సంయుక్త మోర్చా కన్వీనర్ చుండూరి రంగారావుతో పాటు రైతుసంఘాల నేతలు పాల్గొన్నారు. చీమకుర్తిలో జరిగిన కార్యక్రమంలో రైతుసంఘం నేత పమిడి వెంకట్రావు పాల్గొని మాట్లాడారు.

ఆటో కార్మికుల ధర్నా

బాపట్లలో సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రవాణా రంగం కార్మికులకు ఇబ్బందులు గురి చేసే 106 (1)(2) క్లాజ్ తో తీసుకువచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. రేపల్లెలోని బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

CHANGE OF NAME

I,UPPALAPATI RAMA DEVI w/o.UPPALAPATI SREENIVASA RAO(old Name) Resident of 58-9-26,1st floor,Rayal Medows kamasastri street,Ongole,Prakasam District, Andhra Pradesh,India. I have changed my name from **UPPALAPATI RAMA DEVI to BOGANAMPATI RAMA DEVI w/o.UPPALAPATI SREENIVASA RAO(New Name)** Hance forth i will be know as **BOGANAMPATI RAMA DEVI** will be applicable for all purpose

జనరల్ నోటీసు

ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. No. 484/2023
O.S.16/2023

ఇండ్ల విజయలక్ష్మి ...... వాది

V/s

దేవిరెడ్డి రామగోపాల రెడ్డి @ రామగోపాల్ మరియు ఇంకొందరు ..... ప్రతివాది

To

5వ రెస్పాండెంట్

దేవిరెడ్డి సంధ్య, W/o. సాయి,
R/o. డోర్ నెంబర్. 8/294, విన్నకోటావారి వీధి,
మంగమూరు డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నంబరులో గల కేసులో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా, నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ఈ ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 26-02-2024 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీయొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన కేసులో అన్నీ మీ పరోక్షమున తీర్మానించ బడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 15-02-2024 ఇట్లు

పంగులూరి గోవిందయ్య
Reg. No.943/1987
అడ్వకేట్, ఒంగోలు.

జనరల్ నోటీసు

ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

O.S. No : 16/2023

ఇండ్ల విజయలక్ష్మి ...... వాది

Vs

దేవిరెడ్డి రామగోపాల రెడ్డి @ రామగోపాల్ మరియు ఇంకొందరు ..... ప్రతివాది

To

5వ ప్రతివాది

దేవిరెడ్డి సంధ్య, W/o. సాయి,
R/o. డోర్ నెంబర్. 8/294, విన్నకోటావారి వీధి,
మంగమూరు డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నంబరులో గల కేసులో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా, నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ఈ ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 26-02-2024 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీయొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన కేసులో అన్నీ మీ పరోక్షమున తీర్మానించ బడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 15-02-2024 ఇట్లు

పంగులూరి గోవిందయ్య
Reg. No.943/1987
అడ్వకేట్, ఒంగోలు.

మహారాజ శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎ.ఎస్.నెం :1/2020

ముల్లా హసీనా బేగం అలియాస్ ముల్లా హసీనా .. అప్పిలెంట్

వర్సెస్

ముల్లా ఖాదర్ బాషా వగైరాలు ... రెస్పాండెంటులు

టు,

1.ముల్లా ఖాదర్ బాషా, తండ్రి ఖాదర్ మొహిద్దిన్ (ఆర్.1) 2.ముల్లా ఖాదర్ వలి, తండ్రి ఖాదర్ మొహిద్దిన్ (ఆర్ 2)
3. ముల్లా ఖాదర్ బాబు, అలియాస్ ఖాదర్ షరీఫ్, తండ్రి ఖాదర్ మొహిద్దిన్ (ఆర్.3)
4. ముల్లా రహమత్ బీ, భర్త గౌస్ బాషా (ఆర్.4)
5. ముల్లా మొహమ్మద్ రఫీ, తండ్రి గౌస్ బాషా (ఆర్.5)
6. ముల్లా జిలాని బాష, తండ్రి అబ్దుల్ ఖాదర్ (ఆర్.6)
7. ముల్లా మీరావలి, తండ్రి అబ్దుల్ ఖాదర్ (ఆర్.7)
8. షేక్ ఖాదర్ బి, భర్త మస్తాన్ (ఆర్.8)
9. షేక్ రాములేటి మజూమ, భర్త అబ్దుల్ ఖాదర్ (ఆర్.10)
10. శనగపల్లి నాగేశ్వరరావు, తండ్రి రాధాకృష్ణమూర్తి (ఆర్.12)
11. శనగపల్లి మల్లికార్జునరావు తండ్రి రాధాకృష్ణమూర్తి (ఆర్.13)
12. యక్కలి శేషగిరిరావు, తండ్రి అనంత సత్య నారాయణ (ఆర్.14)
13. పెరుమాళ్ళ భాస్కరరావు, తండ్రి చెంచు కృష్ణయ్య (ఆర్.15)
14. వెలిశెట్టి వెంకటేశ్వర్లు, తండ్రి నరసయ్య (ఆర్.16)
15. పొదిలి సుప్రజ, తండ్రి వెంకట నారాయణ (ఆర్.23) అందరిదీ పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా. అను వారికి,

పై నంబర్ అప్పీలులో మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం వాయిదా తే:20-02-2024ది అయి ఉన్నది. కావున పై తేదీన ఉదయం గం.10:30 ని,,లకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 20-02-2024
దరిశి
తేదీ : 16-02-2024 ఇట్లు

టి. రామమోహనరావు,
ఎంవి రమణ కిషోరు,
అడ్వకేట్స్,దరిశి మరియు పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ : **9948139224.**

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.No:19/2021 in EP No:206/2018
in OS No:622/2014

బిట్వీన్:
రాజవరపు రాధస్వామి రెడ్డి ...పిటీషనర్/డి.హెచ్.ఆర్.
మరియు
శేకూరి శివ రామకృష్ణ వగైరాలు ...రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్.

టు,
4వ పిటీషనరు/ జె.డి.ఆర్:
శేకూరి అంజమ్మ, భర్త.సాంబ శివ రావు, నివాసము: మంతెనవారి పాలెం గ్రామము, పిట్టలవానిపాలెం మండలం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్లజిల్లా.

పై నెంబరు ఇ.ఎ. లో 4వ రెస్పాండెంటు/జె.డి.ఆర్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:07-03-2024న ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియ పర్చుడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:07-03-2024

మూలె వెంకట సుబ్బా రెడ్డి,
పిటీషనర్/డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
గుంటూరు జిల్లా. సెల్:**70328 71730**

మహారాజ శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.ఎ.నెం :146/2020
ఇన్
ఎ.ఎస్. నెం:1/2020

ముల్లా హసీనా బేగం అలియాస్ ముల్లా హసీనా ... పిటీషనరు/ అప్పిలెంట్

వర్సెస్

ముల్లా ఖాదర్ భాషా వగైరాలు ... రెస్పాండెంట్ లు

టు,

1. ముల్లా ఖాదర్ బాషా, తండ్రి ఖాదర్ మొహిద్దిన్ (ఆర్.1)
2. ముల్లా ఖాదర్ వలి, తండ్రి ఖాదర్ మొహిద్దిన్ (ఆర్ 2)
3. ముల్లా ఖాదర్ బాబు, అలియాస్ ఖాదర్ షరీఫ్, తండ్రి ఖాదర్ మొహిద్దిన్ (ఆర్.3)
4. ముల్లా రహమత్ బి, భర్త గౌస్ బాషా (ఆర్.4)
5. ముల్లా మొహమ్మద్ రఫీ, తండ్రి గౌస్ బాషా (ఆర్.5)
6. ముల్లా జిలాని బాష, తండ్రి అబ్దుల్ ఖాదర్ (ఆర్.6)
7. ముల్లా మీరావలి, తండ్రి అబ్దుల్ ఖాదర్ (ఆర్.7)
8. షేక్ ఖాదర్ బి, భర్త మస్తాన్ (ఆర్.8)
9. షేక్ రాములేటి మజూమ, భర్త అబ్దుల్ ఖాదర్ (ఆర్.10)
10. శనగపల్లి నాగేశ్వరరావు, తండ్రి రాధాకృష్ణమూర్తి (ఆర్.12)
11.శనగపల్లి మల్లికార్జునరావు తండ్రి రాధాకృష్ణమూర్తి (ఆర్.13)
12. యక్కలి శేషగిరిరావు, తండ్రి అనంత సత్య నారాయణ (ఆర్.14)
13. పెరుమాళ్ళ భాస్కరరావు, తండ్రి చెంచు కృష్ణయ్య (ఆర్.15)
14. వెలిశెట్టి వెంకటేశ్వర్లు, తండ్రి నరసయ్య (ఆర్.16)
15. పొదిలి సుప్రజ, తండ్రి వెంకట నారాయణ (ఆర్.23) అందరిదీ పొదిలి గ్రామం పొదిలి మండలం ప్రకాశం జిల్లా. అను వారికి,

పై నంబరు పిటీషన్లో మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీకోర్టువారు మీనోటీసు నిమిత్తం వాయిదా తే:20-02-2024 ది అయిఉన్నది. కావున పై తేదీన ఉదయం గం.10:30ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 20-02-2024
దరిశి
తేదీ : 16-02-2024 ఇట్లు

టి. రామమోహనరావు,
ఎంవి రమణ కిషోరు,
అడ్వకేట్స్,దరిశి మరియు పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ : **9948139224.**

'ఓట్ ఫర్ ఒపిఎస్'

పిసిపల్లి : పెదఇర్లపాడులో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఒపిఎస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, UPPALAPATI SRINIVASA RAO s/o.RAMAIAH(Old name) Resident of 58-9-26,103, 1st floor,Rayal Medows,kamasastri street,Ongole, Prakasam District,Andhra Pradesh, India. I have Changed my name from **UPPALAPATI SRINIVASA RAO to UPPALAPATI SREENIVASA RAO s/o.RAMAIAH (New Name)** Hence forth i will be know as **UPPALAPATI SREENIVASA RAO** will be applicable for all purpose

CHANGE OF NAME

I, KARICHETI KAVITA w/o.KARICHETI RAMESH BABU(Old name) Resident of 58-9-13(3),Ramakuri Street, Rajamma Hospital,Ongole, Prakasam Dist, Andhra Pradesh, India. I have Changed my name from **KARICHETI KAVITA to KARICHETI KAVITHA w/o.KARICHETI RAMESH BABU(New Name)** Hence forth i will be know as **KARICHETI KAVITHA** will be applicable for all purpose

వేలం ప్రకటన

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 156/2015
ఇన్
ఓ.ఎస్. 1411/2012

(మూడవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ)
ఎం/ఎస్. కళ్యాణ పద్మావతి మిల్ స్టోర్స్, విజయవాడ వారి తరపున ప్రోప్రయిటర్ కటకం చిన్న వెంకట రామలింగేశ్వరరావు, తండ్రి: బాపారావు, నివాసం: విజయవాడ సిట ......డి.హెచ్.ఆర్

వర్సెస్

అంబాల హుసేన్‌రెడ్డి, ప్రోప్రయిటర్ ఆఫ్ శ్రీఅవదూత కాశీనాయన స్టోన్ క్రషర్స్, తండ్రి: రోశిరెడ్డి, నివాసం: యడవల్లి గ్రామం, దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా .... జె.డి.ఆర్.

పై నెంబరు ఇ.పి. లోని డి.హెచ్.ఆర్. తన డిక్రీ బాకీని ఇ.నపి. షెడ్యూలు దాఖాలా జె.డి.ఆర్ యొక్క ఆస్తులను (1 నుండి 6 అయిటములు) వేలం వేయుట ద్వారా వసూలు చేసుకొను నిమిత్తం పై కోర్టులో పై నెంబరు ఇ.పి.ని దాఖలు చేసియున్నాడు. సదరు ఇ.పి. షెడ్యూలు దాఖాలా ఆస్తులను బహిరంగ వేలం వేయు నిమిత్తం సదరు ఇ.పి.ని 02-03-2024వ తేదీన వాయిదా వేసినారు. సదరు ఇ.పి. షెడ్యూలు ఆస్తులను కొనదలుచుకున్న వారు 02-03-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు వారు జరుపు బహిరంగ వేలంలో పాల్గని కొనుగోలు చేసుకోవలసినదిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం యడవల్లి గ్రామం ఇలాఖాలో ఆర్.ఎస్. నెంబరు 734లో ఉన్న 10 హెక్టార్ల భూమిలో యడవల్లి పవర్ డిస్ట్రిబ్యూషన్ లోని పవర్ సర్వీసు నెంబరు 734 కలిగిన విద్యుచ్ఛక్తి కలిగిన భూమికి హద్దులు
తూర్పు: కొడవాలు, పడమర: కొండవాలు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కొండవాలు.

ఈ హద్దులకు లోనైన 10 హెక్టార్ల భూమిలో గల చరాస్తుల వివరములు
1.స్టోన్ క్రషర్ 30/9 రజాక్ కంపెని
రూ. 2,50,000/-
2.15×5 వైబ్రెటింగ్ స్క్రీన్
రూ. 60,000/-
3. రెండు పెద్ద కన్వేయర్లు రూ.10,000/-
4. ఆరు చిన్న కన్వేయర్లు రూ.12,000/-
5. 60 హెచ్‌పి గల పెద్ద మోటారు రూ.25,000/-
6. 15.5 మరియు 3 హెచ్‌పి గల 9 చిన్నమోటార్లు రూ. 20,000/-
పై వస్తువుల డి.హెచ్.ఆర్ విలువ మొత్తం రూ. 3,77,000/-
ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 3,27,000/-

వేలం తేదీ: 02-03-2024

ఇట్లు

ఐ.నాగేశ్వరరావు
అడ్వకేట్, మార్కాపురం.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి మద్దిపాడు

మండల పరిధిలోని గుండ్లాపల్లి నుంచి అన్నంగి వరకూ తారు రోడ్డు నిర్మాణానికి మంత్రి నాగార్జున శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మంత్రిని గజమాలతో సత్కరించారు. గుండ్లాపల్లి నుంచి గుండ్లకమ్మ ప్రాజెక్టు మీదుగా అన్నంగి వరకూ రూ.1.20 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో తారు రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, జడ్‌పిటిసి తేళ్ల పుల్లారావు,గ్రామ సర్పంచి పల్లపాటి లోకేశ్వరి అన్వేష్, ఎంపిటిసి రావిపాటి వెంకట సుజాత రమేష్, సర్పంచులు, వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

362 మందికి వైద్యపరీక్షలు

పిసిపల్లి : మండల పరిధిలోని చినఒరిమడుగు గ్రామంలో జగనన్న సురక్ష ఆరోగ్య వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 362 మందికి వైద్య పరీక్షలు మందులు అందజేసినట్లు ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ మంజుల తెలిపారు. వైద్యశిబిరంలో డాక్టర్ వీరాంజనేయ నాయక్, డాక్టర్ ఫిరోజ్‌కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 64 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అవసరమని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డివి.రమణారెడ్డి, ఎంఇఒ, సర్పంచి మోతుకూరి నరేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి విశ్వరూపాచారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

నులిపురుగుల నివారణ మాత్రలు నూరు శాతం పంపిణీ చేసినట్లు స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ యషిత తెలిపారు. మండలంలో మొత్తం 4,236 మంది చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించినట్లు ఆమె తెలిపారు.

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ప్రజావక్తి- టంగుటూరు

ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ నిరుపేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు పేర్కొన్నారు. టంగుటూరు -4 సచివాలయం వద్ద ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జి. బాలాజీ అశోక్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, సోమేపల్లి మురళీకష్ణ, వైసిపి నాయకుడు తుల్లిబిల్లి అశోక్ బాబు, సచివాలయ కన్వీనర్ పులిచర్ల కోటయ్య, కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్, షేక్ ఆశా బీ, హరీష్, క్రాంతి, రాజు, కిరణ్,సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

ఎపిఐఐసి చైర్మన్ 'జంకె'కు సన్మానం

ప్రజాశక్తి-పొదిలి

ఎపిఐఐసి చైర్మన్ గా నియమితులైన మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డిని పొదిలికి చెందిన పలువురు నాయకులు మార్కాపురంలోని ఆయన గృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరక్టర్ కసిరెడ్డి వెంకట రమణా రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, కంభం ఎఎంసి మాజీ చైర్మన్ వై. వెంకటేశ్వరరావు, పొదిలి మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, వైసిపి మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి.శ్రీను, కంబాలపాడు మాజీ సర్పంచి పులగొర్ల శ్రీనివాసులు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు ఆనికాళ్ళ ఈశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మికి అభినందనలు

ప్రజాశక్తి-కురిచేడు

దర్శి నియోజకవర్గ కాపు సేన మహిళా అధ్యక్షురాలిగా లక్ష్మి నియమితులయ్యారు. అందులో భాగంగా దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికిపాటి వెంకట్ శుక్రవారం లక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు తోట రామారావు, ప్రకాశం జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి, జనసేన, టిడిపి నాయకులు కమతం నాగిరెడ్డి, మసిరెడ్డి శ్రీను, మునగాల సుబ్బారావు, పులి కిషోర్. మల్లెల వెంకటేశ్వర్లు, పి. రవీంద్ర పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దర్శి

గ్రామాల్లోని సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని 17వ వార్డులో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తరువాత గ్రామాల్లో ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందినట్లు తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను చోట తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. తొలుత బూచేపల్లికి మహిళలకు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస



స్థానికులతో మాట్లాడుతున్న బూచేపల్లి

వెంకటరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఎస్ఎం. బాషా, కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, నాయకులు అచ్చయ్య, సర్పంచులు సంఘం అధ్యక్షుడు రామ్‌భూపాల్‌రెడ్డి, కొల్లా భాస్కర్, వైసిపి పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, 17వ వార్డు నాయకులు పానెం రెహమాన్, మజ్ను వలి, వెంకటరెడ్డి, హుస్సేన్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న కాలనీ వాసులు

తాగు నీటి కోసం ఆందోళన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ చదలవాడ గ్రామ ఎస్‌టికాలనీ ఖాళీ బిందెలతో సచివాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పనుల కోసం వెళ్లే తాము తాగునీటి కోసం అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పమిడి ముక్కల శివ కష్ణ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎస్‌సి కాలనీలో నీటి సమస్యను పరిష్కరిస్తామని నాయకులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి కాలనీ వాసులు పాల్గొన్నారు.

నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి -బేస్తవారిపేట

నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తానని వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్ ఛార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కె.నాగార్జున రెడ్డి తెలిపారు. నాగార్జున రెడ్డి శుక్రవారం మార్కాపురం నుంచి బేస్తవారి పేటకు భారీ ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్‌పిటిసి బండ్లమూడి వెంకటరాజు, వైసిపి నాయకులు ప్రేమానందం, మట్టా రమేష్, పెరుమారెడ్డి ఈశ్వర్ రెడ్డి, బాదం శివ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

'దద్దాల' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు దద్దాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్‌పిటిసి కస్తూరి రెడ్డి, సర్పంచి కాసుల గురవయ్య, వైసిపి నాయకులు గోపాల్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీహరి రెడ్డి, మాలి పాల్గొన్నారు

ఎమ్మెల్యే రాంబాబు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో రథ సప్తమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మాజీ జడ్‌పిటిసి సాయి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ వైసిపి నాయకులు అన్నా రాంబాబుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రబ్బానీ బాషా, యక్కలి శేషగిరిరావు, శ్రావణి వెంకటేశ్వర్లు, దోర్నాల వరలక్ష్మమ్మ, గుంటూరి పిచ్చిరెడ్డి, వైసిపి యూత్ పట్టణ అధ్యక్షుడు షేక్ రబ్బానీ బాషా, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పాల్గొన్నారు.

వీరాంజనేయులుకు బూచేపల్లి నివాళి

ప్రజాశక్తి-ముండ్లమూరు

పోలవరం సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కోండ్రు వీరాంజనేయులు గురువారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని వైసిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. మృతుడి భార్య విజయలక్ష్మికి రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్ రెడ్డి , డివిజన్ సెక్రెటరీ శీను, ప్రెసిడెంట్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయలుకు నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశ భాషలందు తెలుగు లెస్స అని ఎలుగెత్తి చాటిన శ్రీకష్ణదేవరాయలు స్ఫూర్తితో అందరూ తెలుగు భాషాభివద్ధికి పునరంకితం కావాలని సాహితీ లోకం పిలుపునిచ్చింది. శ్రీకష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు జయంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ 500 ఏళ్ల నాడే తెలుగు భాషకు, తెలుగు జాతికి, తెలుగు నేలకు విశిష్టత ఖ్యాతిని కల్పించిన రాయలవారిని స్మరించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం నాగభైరవ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవ అధ్యక్షురాలు టి.అరుణ, రాయలు విగ్రహ ప్రతిష్టాపకులు,లలిత కళ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, కళా మిత్రమండలి జాతీయ లోగిలి అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి, బీరం అరుణ, శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మిడసల మల్లికార్జునరావు, యువి. రత్నం, బొమ్మరాజు మారుతీ భాస్కర శర్మ, అనుముల మహేంద్ర కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

శింగరాయకొండ : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. అందిన వివరాల ప్రకారం...శింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో ఒకటో నంబరు ప్లాట్ ఫారంపై గుర్తు తెలియని 40 సంవత్సరాల వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉన్నాడు. మృతుడి ముఖంపై రక్తగాయాలు ఉన్నాయి. మృతుగి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో రైల్వే పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరికి గాయాలు

కొమరోలు : కారు, లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాల య్యాయి. ఈ ఘటన కొమరోలులోని సాయిబాబా, అంకాలమ్మ గుడి మూల మలుపు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పోరుమామిళ్ల నుంచి అమరావతికి వెళ్తున్న కారును గుంటూరు నుంచి కడపకు వెళ్తున్న లారీ ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నంద్యాల వైద్యశాలకు తరలించారు.

అదుతప్పి ఆటో బోల్తా..

ముగ్గురికి గాయాలు

పెద్దదోర్నాల : ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో ముగ్గురి గాయాలయ్యాయి. ఈ ఘటన ఘటన మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లా నాగార్జునసాగర్‌కు చెందిన బాలకోటమ్మ కుటుంబం పెద్దదోర్నాల మండలంలోని ఐనముక్కల గ్రామంలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో బాలకోటమ్మ, చరణ్, సురేష్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు వైద్యశాలకు తరలించారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-పిసిపల్లి

విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఇఓ-1 జి.సంజీవ్ తెలిపారు. మండల పరిధిలోని నేరేడుపల్లి జడ్‌పి హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు టి.అంజనదేవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గౌస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీషా బేగం తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే విజయాన్ని సాధించవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఇఒ ప్రసాదరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంచుకోవాలి : దద్దాల

ప్రజాశక్తి పామూరు

విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ నైపుణ్యం పెంచుకోవాలని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలతిపారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో యానివర్స్ డే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మారు మూల ప్రాంతములో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను ప్రతి విద్యార్థి నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామస్వామి, నాయకులు రామిరెడ్డి గట్ల భాస్కర్ రెడ్డి అంబటి కొండారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా బంద్



బాపట్లలో ఆటో కార్మికుల ధర్నా

బంద్‌కు మద్దతుగా కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన గ్రామీణ బంధుకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో ఆటో కార్మికులు శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రవాణా రంగం కార్మికులను ఇబ్బందులకు గురిచేసే 106(1), (2) క్లాజ్‌తో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. ఆకస్మికంగా జరిగే ప్రమాదాల్లో డ్రైవర్లను నేరస్తులను చేసేవిధంగా చట్టం ఉందని అన్నారు. ఈ చట్టం ప్రకారం గరిష్టంగా పదేళ్ళు జైలు శిక్ష, రూ.10లక్షలు జరిమానా విధించడం సరికాదన్నారు. ఈ చట్టం డ్రైవర్లకు ఉరి తాడు లాంటిదన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శరత్, జి శామ్యూల్, ఆటో యూనియన్ నాయకులు బి బుచ్చిరాజు, నాగరాజు, బ్రహ్మం, గోపి పాల్గొన్నారు.

వైసిపి పర్చూరు సమన్వయకర్తగా యడం బాలాజీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా


బాలినేనితో యడం బాలాజీ

చీరాలకు చెందిన యడం బాలాజీ శుక్రవారం తాడేపల్లిలో వైసిపి అధినేత జగన్‌ను కలిశారు. బాలాజీని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన వైసిపి అధినేత జగన్ వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా యడం బాలాజిని నియమించారు. వీలైనంత వెంటనే పర్చూరు నియోజక వర్గంలో పర్యటించి పార్టీని బలోపేతం చెయ్యాలని కోరారు. అందరిని సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా సమిష్టి కృషి చేయాలన్నారు. ఈ మేరకు బాలాజిని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నట్లు చెప్పారు. బాలాజితో పాటు పర్చూరు మాజీ ఎంపిపి కొల్లా వెంకట్రావ్, గాజుల రమేష్, ఎన్‌ఆర్‌ఐ అశోక్‌రెడ్డిలు జగన్ కలిశారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డిని బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు.

జిల్లా రెవెన్యూ అధికారిగా సత్తిబాబు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా


కలెక్టర్‌ను కలిసిన డిఆర్‌ఓ సత్తిబాబు

జిల్లా రెవెన్యూ అధికారిగా సిహెచ్ సత్తిబాబు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కోనసీమలో డిఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీలో భాగంగా బాపట్ల జిల్లా డిఆర్‌ఓగా ప్రభుత్వం నియమించింది. కలెక్టర్ పి రంజిత్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

'ఎస్‌ఎస్‌ఎ' జిల్లా అధికారిగా సుధాకర్


కలెక్టర్‌తో వెంకట సుధాకర్

జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారిగా ఎం వెంకట సుధాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ పి రంజిత్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు.


పంగులూరులో భారత్ బంద్‌కు మద్దతు తెలిసిన శీలం

ప్రజాశక్తి - పంగులూరు

దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ బంద్ మండలంలో విజయవంతంగా నిర్వహించారు. ఎస్‌బిఐ, ఎపిజిబి బ్యాంకులతోపాటు జెడ్‌పి ఉన్నత పాఠశాల, సచివాలయాలు, మండల కార్యాలయాలు బంద్ చేశారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న బందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. మండలంలోని బయట మంజులూరు, ముప్పవరం గ్రామాల్లో బంద్ చేశారు. మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం బందుకు మద్దతు ప్రకటించారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయండి వినోద్ బాబు, సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, మహిళా సంఘం జిల్లా నాయకురాలు రాయిని కృష్ణకుమారి, ప్రజా సంఘాల నాయకులు సరికొండ రామచంద్రరాజు, సరికొండ లక్ష్మణరాజు, రత్నాకరం సుబ్బరాజు, జొన్నలగడ్డ లక్ష్మీనారాయణరాజు, ఆదుం సాహెబ్, తలపనేని సుబ్బారావు, తానికొండ సుధాకర్, వేమూరి సునంద బాబు, చిలుకూరి కోటయ్య, పెంట్యాల భాస్కర్, పెంట్యాల రవీంద్రబాబు, చిలుకూరి రామాంజనేయులు, చిలుకూరి వెంకటేశ్వరరావు, చిలుకూరి శ్రీనివాసరావు, పోతుగంటి శ్రీను, నిడమానూరి వెంకటేష్, నందవరపు బాజీ, పారుమంచి హమీద్, కుంట ఆదాం, వేమూరి రోశయ్య, అద్దేపల్లి కిషోర్ బాబు, పోతుగంటి ఫాతిమాభి, కారుసాల వెంకటరత్నం, రాయిని సీతమ్మ, బాచిన శ్రీదేవి, రాయిని సీతారావమ్మ, బాచిన సీత, బాచిన సింగమ్మపాల్గొన్నారు.


అద్దంకిలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన

అద్దంకి : అఖిల భారత రైతు, కార్మిక సంఘాల గ్రామీణ బందుకు మద్దతుగా శుక్రవారం స్థానిక బంగ్లా రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ 16నెలలపాటు అఖిల భారత స్థాయిలో రైతులు ఢిల్లీలో ఉద్యమించి 750మందిపైబడి మృతి చెందారని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సాధించుకున్న హామీలను అమలు చేయాలని కోరుతూ గత రెండు రోజులుగా ఢిల్లీ సరిహద్దుల్లో సాగిస్తున్న రైతాంగ ఉద్యమాన్ని బలపరుస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, కెఎల్‌డి ప్రసాదు, సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డి, ఆదాము, ఫ్రూట్ మర్చంట్ నాయకులు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు కాకర్ల వెంకటేశ్వర్లు, కెవి శ్రీనివాసరావు, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొల్లూరు : అఖిల భారత రైతు కార్మిక సంఘాల గ్రామీణ బందుకు మద్దతుగా శుక్రవారం కొల్లూరులో సిపిఎం ఎపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య, సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం నుండి గ్రోమోర్ సెంటర్ వరకు నిరసన తెలిపారు. అక్కడ నుండి పోస్టాఫీసు వరకు ముగించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం గిట్టుబాటు ధర నిర్ణయించాలని కోరారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ చట్టాన్ని విస్తృతపర్చి రోజుకు రూ.600 కూలి దక్కేలా చేయాలని కోరారు. జాతీయ పంట బీమా పథకాన్ని రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా అమలు చేయాలని కోరారు.


పర్చూరు బొమ్మల సెంటర్లో సిపిఎం నిరసన

పర్చూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తిపలకలని దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె, గ్రామీణ బందు పిలుపు మేరకు సిపిఎం కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, సిఐటియు అధ్యక్షుడు బండారు చిన్నదాసు మాట్లాడారు. కార్యక్రమంలో కె శ్రీనివాసరావు, డేవిడ్, కె బాబు, ఆర్ బుల్లయ్య, ఆళ్ల వెంకట్రామయ్య పాల్గొన్నారు.


మార్టూరులో నిరసన ర్యాలీ చేస్తున్న సిఐటియు నాయకులు

మార్టూరు రూరల్ : రైతులు, కార్మికుల సమస్యలపై ఢిల్లీ సరిహద్దులో ఆందోళన చేస్తున్న రైతులకు సంఘీభావంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు బంద్ విజయవంతం చేశారు. వ్యాపార సంస్థలు, బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్‌కు మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ బాషా, పాలేపు సాంబయ్య, వీరవల్లి కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు, గొట్టిపాటి శేషాద్రి, బొడెంపుడి సూరిబాబు, మహిళా నాయకురాలు సుజాత పాల్గొన్నారు.

రేపల్లె : గ్రామీణ బంద్‌కు మద్దతుగా స్థానిక బస్టాండ్ సెంటర్లో సీఐటీయు నిరసన ప్రదర్శన చేశారు. మోడీ ప్రభుత్వంకి ప్రజలంతా ఐక్యంగా బుద్ధిచెప్పాలనీ సీఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, నాయకులు ఎన్ కృష్ణకుమారి, కె రత్నకుమారి, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జి ధర్మరాజు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు టి బుజ్జి, వినాయక సుమో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, సాయి, మదర్ దెరిసా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు యు నాంచరయ్య, రైతుసంఘం నాయకులు జి దానియేలు, సిఐటియు కె ఆశీర్వాధం పాల్గొన్నారు.

వేటపాలెం : కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా ఏఐఎఫ్టిడి న్యూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. చిన్న బజారు సెంటర్ నుండి గడియార స్తంభం వరకు నిర్వహించారు. మూడు నల్ల చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏటీఎం నాయకులు పింజల భూషణం బాబు, గుత్తి హనుమంతరావు, చేనేత నాయకులు లేళ్ల రమేష్, బొడ్డు బాలసుబ్రమణ్యం, కిసాన్ రైతు మోర్చా నాయకులు పల్లపోలు నాగ మనోహర లోహియా, ప్రజా గాయకుడు షేక్ షరీఫ్ పాల్గొన్నారు.


వేటపాలెంలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

భట్టిప్రోలు : రైతు, కార్మిక, కర్షక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ శుక్రవారం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి తదితర సంఘాలు పిలుపు మేరకు చేపట్టిన బంధు సందర్భంగా స్థానిక రథం సెంటర్ నుండి పోస్టాఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ, సత్యనారాయణ, నాగాంజనేయులు పాల్గొన్నారు.

కర్లపాలెం : కేంద్రంలో మోడీ ప్రభుత్వంకి ప్రజలు బుద్ధిచెప్పాలిని సీఐటీయు జిల్లా నాయకులు జె శామ్యూల్ కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో ఐలాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ కార్యదర్శి వసంత, నాయకులు విజయలక్ష్మి, శివ పార్వతి, అశ్విని, నిర్మల, సీఐటీయు నాయకులు కె శరత్ పాల్గొన్నారు.



చీరాలలో నిరసన ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

చీరాల : దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంధులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి గడియారం స్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి శ్రీనివాసరావు, సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు, కార్యదర్శి ఎం వసంతరావు, పొట్టి శ్రీరాములు టాక్సీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు మోజేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు వై సింగయ్య, అస్లాం భాష, కెబికె రెడ్డి పాల్గొన్నారు.


కారంచేడులో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక నాయకులు

కారంచేడు : దేశవ్యాప్త గ్రామీణ సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు, రవాణా రంగంపై కొత్తగా వచ్చిన చట్టాలు రద్దు చేయాలని, అధిక పెనా ల్టీలు రద్దు చేయాలని, ఢిల్లీలో రైతులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతుగా నిరసన తెలిపారు. స్థానిక కాల్వ సెంటర్లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య, ఆటో కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, వంశీ, రాఘవ, రాంబాబు, కరుణాకర్ పాల్గొన్నారు.


కొల్లూరులో రైతు కార్మిక సంఘాల గ్రామీణ బంద్


భట్టిప్రోలులో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు


కర్లపాలెం ఐ ల్యాండ్ సెంటర్ నందు మానవహారం

గ్రామీణ భారత్ బంద్ సక్సెస్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రధాని మోడీని గద్దె దించేందుకు అన్ని వర్గాలు సహకరించాలని పలువురు నేతలు కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్- పారిశ్రామిక సమ్మె శుక్రవారం నిర్వహించారు. తొలుత కర్నూల్ రోడ్ ఫ్లైఓవర్ నుంచి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శన ఆర్‌టిసి బస్టాండ్ , అద్దంకి బస్టాండ్, మస్తాన్ దర్గా, మిరియాల పాలెం సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాలు పేరిట ప్రధాని అంబానీ, అదానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు అప్పగి స్తున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ మాట్లాడుతూ మూడేళ్ల క్రితం ఢిల్లీలో రైతు సంఘాల ఆధ్వర్యంలో 13 నెలల పాటు సాగిన ఉద్యమం చారిత్రాత్మకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఎఐటియుసి నాయకులు పివిఆర్.చౌదరి , ఐఎఫ్‌టియు నాయకులు ఆర్.మోహన్, ఎఐఎఫ్‌టియు నాయకులు ఎంఎస్.సాయి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు, రైతు సంఘం జిల్లా నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకురాలు ఎస్.లలిత కుమారి , ఐపిడిఆర్ రాష్ట్ర నాయకులు చావలి సుధాకర్ రావు, ఐఎల్‌పి జిల్లా నాయకులు దాసరి సుందరం, పిఒ డబ్ల్యు నాయకురాలు బి.పద్మ, కెవిపిఎస్ నాయకులు జార్జి, బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు రాజేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు ,టి.మహేష్ ,సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ జిల్లా నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆర్.వెంకట్రావు, కె.సుబ్బారావు, సుబ్బారావు పాల్గొన్నారు.


ఒంగోలులో మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

కొండపి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి. మస్తాన్, ఎపి మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి జి.వందనం, రూబెన్, అంగలకుర్తి బ్రహ్మయ్య, అంగన్ వాడీలు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ గ్రామీణ బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు రాయల మాలకొండయ్య , జిఎంపిఎస్ నాయకుడు ఖండే బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు తిరుపతయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పార్వతి, నారాయణమ్మ, ఇఒఎ నాయకురాలు జయలక్ష్మి, ఆశా వర్కర్లు రాణి, పద్మ, మనోరమ్మ, వెంకటేశ్వర్లు, రమేష్, మనోహర్ పాల్గొన్నారు.

చీమకుర్తి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గామీణ బంద్, పారిశ్రామిక సమ్మె నిర్వహించారు. తొలుత ఎన్ఎస్‌పి కాలనీ నుంచి హరిహరక్షేత్రం వరకూ ట్రాక్టర్, బైకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బెజవాడ శ్రీను, చిన్నపురెడ్డి, నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి, కంకణాల వెంకటేశ్వర్లు, కౌలు రైతు నాయకులు ఓబులరెడ్డి, సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొదిలి : దేశంలో కార్మికుల హక్కులు పరిరక్షించాలంటే బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల కార్యదర్శి కెవి.రత్నం , సిఐటియు మండల కార్యదర్శి బి.కోటేశ్వరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.సుబ్బయ్య, కెవి.నరసింహం, అల్లాభక్షు, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ఐఎం.శోభారాణి, నాయకులు శారధ, రమణమ్మ, నరసమ్మ, ప్రజావతి, నిర్మల, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.పద్మ, నందిని, సివిల్ సప్లై యూనియన్ నాయకులు కె.ప్రసాద్, కె.వెంకటయ్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామీణ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవాధ్యక్షుడు సందు వెంకటేశ్వరరావు



పొదిలిలో బంద్ నిర్వహిస్తున్న నాయకులు

మాట్లాడుతూ బిజెపి పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని 762 మంది రైతులు ప్రాణత్యాగం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీను, జార్జి, లక్ష్మయ్య, శాంసన్, ఝాన్సీరాణి, మరియమ్మ, యోగేశ్వరమ్మ, గౌసియా,అంజలి, చిట్టెమ్మ పాల్గొన్నారు.

కనిగిరి : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనం పాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసికేశవరావు, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి తెలిపారు. వామపక్ష,కార్మిక, రైతు సంఘ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. తొలుత భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకుడు కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు బషీరా, ప్రసన్న, ప్రసాద్, ఖాదరవలి, శాంత కుమారి, రజిని, లిబరేషన్ జిల్లా నాయకులు పాలూరి రమణారెడ్డి, ఎఐటియుసి నాయకులు యాసిన్, రామారావు, మోహన్,బాలి రెడ్డి, కాశీం వలి, పవన్ ,సురేష్ పాల్గొన్నారు.

టంగుటూరు : కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పేరాబత్తిన శ్రీను, కొల్లాబత్తిన శ్రీనివాసులు, మల్లాల యానాది, ఐఎఫ్‌టియు నాయకులు వెంకట్రావు, రంగారావు తిరుమల, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొడ్డు సతీష్, ఎఐటియుసి నాయకులు ప్రభాకర్, భాస్కర్, రైతు నాయకుడు వెంకట్రావు పాల్గొన్నారు.

దర్శి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం, సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఎల్ఐసి, పోస్టల్ కార్యాలయాలను మూయించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దర్శి నియోజకవర్గ నాయకులు తాండవ రంగారావు, ఎఐటియుసి నాయకుడు మాడపాకుల రమేష్, నారాయణ, జూపల్లి కోటేశ్వరరావు, అంజయ్య, కరుణానిధి, నాగేశ్వరరావు, కోటయ్య, అంజిబాబు, కాలేబాషా, మోహన్‌రావు, అరుణ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

మద్దిపాడు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామీణబంద్, పారిశ్రామిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఎఎంసి మాజీ చైర్మన్ మండవ రంగారావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి గద్దె దింపక పోతే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకుడు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు, వెంకటరామిరెడ్డి, శేషయ్య, నరజర్ల శ్రీను, లారీ యూనియన్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, రామరాజు, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణ, దిలీప్, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కాసిం, ఉబ్బా ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొబ్బా వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ మండల నాయకుడు కాకుమాను సుబ్బారావు, ఎఐటియుసి నాయకుడుఏ పావులూరి అంజయ్య, ఆటో యూనియన్ నాయకులు సుభాని, తెలుగు రైతు నాయకులు ఉమా


కొప్పోలులో బంద్ నిర్వహిస్తున్న నాయకులు

మహేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సిసిపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు మహేష్, విజయ కుమారి, బుజ్జి, ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, ఎన్.రత్నకుమారి, సిహెచ్.అజీస్, కుమార్, డి.రమేష్, వై.పేరయ్య, కొడవటికంటి కొండయ్య, ఎం.తిరుపాల్‌రెడ్డి, కుంభగిరి మాల్యాద్రి, పరిమి నారాయణ, పారా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు సబర్బన్ : కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కొప్పోలులో గ్రామీణ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకులు, పాఠశాలలు మూయించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు పెట్లూరి హనుమంతరావు, సిఐటియు నాయకులు మధిర ఆదినారాయణ, జి. శ్రీనివాసరావు, బొడపాటి రాఘవరావు, ఆవుల మంద అంజి, జి.శ్రీనివాసరావు, వై. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పిఎస్‌పురం రూరల్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ వామపక్ష, కార్మిక, రైతు సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ నిర్వహించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవాధ్యక్షుడు ఎస్. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగ నంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు బి.జేసురత్నం, సిహెచ్.రఫియా, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుర్రం లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

శింగరాయకొండ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామీణ బంద్, కార్మిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు టంగుటూరి రాము, ఎఐటియుసి నాయకులు బాలకోటయ్య, బాలాజీరెడ్డి, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు కె.నాంచార్లు, సుల్తాన్, బాషా, అంబటి కొండలరావు, పులగర కృష్ణయ్య పాల్గొన్నారు.

జరుగుమల్లిలో..

శింగరాయకొండ : కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జరుగుమల్లిలో గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తన్నీరు సుబ్బారావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య, సిఐటియు నాయకులు బెజవాడ శివయ్య, గుడిపూడి అంకయ్య, గుంతోటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, ఎపిఫీల్డ్ అసిస్టెంట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు రాధమ్మ , అంగన్‌వాడీలు దారా స్వప్న, లలితమ్మ, అరుణ, మహాలక్ష్మి, గౌసియా, ఆదెమ్మ, మాధవి, సౌజన్య, నాగవేణి, కోటేశ్వరి,ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కొటికల తిరుపతయ్య,జీవన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు పాల్గొన్నారు.

పామూరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. గౌస్ బాషా ,జన విజ్ఞాన వేదిక నాయకుడు కె.శంకర్, నాయకులు శ్రీను, పుల్లయ్య, వెంకటేశ్వర్లు కరిముల్లా, ఖాసీం సాహెబ్ వీరనారాయణ, ఎఐటియుసి నాయకులు మౌలాలి, సుబ్బారావు, సూరిబాబు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ముండ్లమూరు : కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు ,హనుమంతరావు, కొండలు, ఎర్రయ్య, రాజా రమేష్, సత్యం, యాకూబ్ , అంగన్‌వాడీలు అజిత ,జ్యోతి, విజయలక్ష్మి ,జయశ్రీ, దీనమ్మ పాల్గొన్నారు

దొనకొండ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామీణ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్నా హనుమయ్య, కర్నా కృష్ణ, సిఐటియు కార్యకర్తలు కుందుర్తి అనీల్, మేళం సంతోష్, కొమరగిరి శ్రీను, కొండా ప్రాన్సిస్, మాలపోలు అంజిబాబు, పురుషోత్తం కాశయ్య, బలిరి రమణయ్య, ఆదాం, గుడిమెట్ల ఆనందరావు, వెంకటేశ్వర్లు, బండారు శ్రీకాంత్, గుడిమెట్ల దావీదు, రామయ్య, గుడిమెట్ల విజయ్‌కుమార్, నరసింహులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రైతు,కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటరులో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతి బాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నుంచి ట్రాక్టర్లు, బైకులతో పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్ , రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మారెళ్ళ వెంకట్రావు,జిజబసవపున్నయ్య, రైతులు పాల్గొన్నారు.

కొత్తపట్నం : బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ వామపక్ష, కార్మిక, రైతు సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్.స్వామిరెడ్డి, నాయకులుశ్రీరాములు రెడ్డి, ప్రకాశం, బి.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చీమకుర్తిలో మాట్లాడుతున్న నాయకులు


కొండపిలో బంద్ నిర్వహిస్తున్న నాయకులు



కనిగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



దర్శిలో బంద్ నిర్వహిస్తున్న నాయకులు

నిన్నటి దాకా శత్రువులు..నేడు మిత్రులా?



మాట్లాడుతున్న వైసిపి ఇన్చార్జి హనిమిరెడ్డి

ప్రజాశక్తి - అద్దంకి

నాలుగున్నరేళ్లుగా తిట్టుకుని నేడు మిత్రులుగా ప్రజల ముందుకు వస్తున్న నాయకుల పట్ల అప్రమత్తం గా ఉండాలని, నమ్మి మోసపోవద్దని పరోక్షంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్యను ఉద్దేశించి వైసీపీ ఇంచార్జి హనిమిరెడ్డి విమర్శించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో మహిళా పొదుపు, గ్రామ సహాయకులు, విఓఏలతో ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. వైసీపీ మాజీ ఇంచార్జి బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య టీడీపీ అధినేత చంద్రబాబును కలిసి సంఘీభావం ప్రకటించి త్వరలో తమ అనుచరులతో టీడీపీలో చేరుతామని ప్రకటించిన నేపథ్యంలో హనిమిరెడ్డి ఆరోపణలు చేశారు. జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు రాజకీయ పార్టీలు గుంపు కట్టినట్లే నియోజకవర్గంలో వైసీపీని ఎదుర్కొనేందుకు కొంతమంది గుంపు కడుతున్నారని అన్నారు. ఇక్కడున్న మహిళల మద్దత్తుతో ఆ గుంపును ఎదుర్కొంటామని ఆయన భరోసా ఇచ్చారు. వ్యక్తి గతంగా రాజకీయాలు తనకు కొత్తయినా సిఎంతో నేరుగా కలిసే సాన్నిహిత్యం ఉందన్నారు. అన్ని విధాలుగా ఎదుర్కొనేందుకే జగనన్న తనను పంపారని అన్నారు. అందరి మద్దత్తుతో గెలిచి కానుకగా ఇవ్వాలన్నారు. విఓఏలుగా ఎన్నో మహిళా గ్రూపులు నడుపుతున్నారని అన్నారు. వారందరిని చైతన్యం చేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం మారితే మీ పోస్టులన్ని రద్దుచేసి మరొకరికిచ్చే ప్రమాదం ఉందని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలతో ప్రభుత్వాన్ని, ప్రభుత్వ సేవలను ఇంటిముందుకు తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.

టిడిపి సభకు తరలివెళ్లాలి



టిడిపి సమావేశంలో మాజీ మంత్రి నక్క ఆనందబాబు

ప్రజాశక్తి - కొల్లూరు

ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధి కదిలిరా చంద్రబాబు సభ పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో జరుగుతుందని, సభకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని మాజీ మంత్రి నక్క ఆనందబాబు కోరారు. స్థానిక ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో టిడిపి సర్వసభ్య సమావేశం మైనేని మురళీకృష్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సభలో ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోలాహలం వచ్చేసిందని అన్నారు. 54రోజుల్లో ఎన్నికల్లు జరగనున్నాయని అన్నారు. ఐదేళ్లుగా ప్రజలు అనుభవించిన బాధలకి అంతం పలకాల్సిన సమయం వచ్చిందని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఒక్క ఛాన్స్ అని పాదయాత్ర చేసిన జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. వైసిపి పాలనలో యువతకు భవిష్యత్తు లేకుండా పోయిందని అన్నారు. మండలంలోని దోనేపూడి గ్రామానికి చెందిన 30 మంది వైసీపీ కార్యకర్తలు ఆనంద బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ గొరిగిపూడి ప్రసాద్, బుజ్జి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఇంకొల్లులో జరిగే కదలిరా సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని మాజీమంత్రి నక్కా ఆనందబాబు కోరారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం టిడిపి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి వాకా శేషుబాబు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. వైసిపి అరాచకాల నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు టిడిపిని గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, వేములపల్లి జగన్నాధరావు, బట్టు మల్లికార్జునరావు, కనపర్తి సుంద ్రరావు, మాజీ ఎంపీటీసీ ఎడ్ల జయశీలరావు, వై కరుణ శ్రీనివాసరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, జంగం సాంసన్ పాల్గొన్నారు.

గొట్టిపాటిని కలిసిన టి.కొప్పెరపాడు నాయకులు



రవికుమార్‌ను కలిసిన టి.కొప్పెరపాడు నాయకులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన నాయకులు ఎంఎల్ఏ గొట్టిపాటి రవికుమార్‌ను చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. వైసీపీ పాలనలో అంధకారంలోకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్‌కు పునర్జీవం పోసేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని అన్నారు. ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో టి.కొప్పెరపాడు సర్పంచ్ ఎన్నికపాటి కళ్యాణి శ్రీనివాసరావు, పూనాటి రామాంజనేయులు (సింగర్), మాజీ సర్పంచ్ చతరాజుపల్లి పూర్ణబాబు, మాజీ ఎంపీటీసీ ఎడ్లూరి పెద నల్లయ్య, టిడిపి మాజీ అధ్యక్షులు చింతల సహదేవుడు పాల్గొన్నారు.

కన్నతల్లిని కోల్పోయిన చిన్నారులు

పరిస్థితి విషమించి దేవి మృతి

ప్రజాశక్తి - పంగులూరు

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించి కోమాలోకి వెళ్లిపోయిన చిన్నారి లక్ష్మీ తల్లి దేవి (35) గురువారం రాత్రి మరణించారు. దేవి పెద్ద కుమారుడు సుమన్ ఆమెకు అంత్యక్రియలు గుంటూరులోనే శుక్రవారం నిర్వహించారు. 'చెల్లెళ్లకు, తమ్ముళ్లకు అన్నీ తానై...' అనే శీర్షికతో ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనం పాఠకులకు తెలిసినదే. తమ్ముళ్లకు, చెల్లెళ్లకు అన్ని తానై సేవలందిస్తున్న 10ఏళ్ల లక్ష్మి తల్లి దేవి మరణించింది. రామకూరు గ్రామ శివారులో కొండ క్రషర్ దగ్గర పనిచేస్తున్న దేవా, దేవి దంపతులకు ఆరుగురు సంతానం కాగా, మతిస్థిమితంలేని దేవి ఏడవసారి గర్భం దాల్చిన కాన్పు సమయంలో ఇబ్బంది పడుతుండగా గ్రామస్తులు అంబులెన్స్ ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడే ఓ ఆడపిల్లకు ఆమె జన్మనిచ్చింది. అయితే పుట్టిన కొద్దిసేపటికే శిశువు మరణించగా తల్లి కోమాలోకి వెళ్ళింది. నాలుగు రోజులపాటు కోమాలో ఉండి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. రామకూరులో ఉన్న ఐదుగురు పసి బిడ్డలకు తల్లి మృతదేహాన్ని తీసుకొచ్చి చూపించే పరిస్థితి లేక, ఆమె భర్త దేవా భార్య మృతదేహానికి గుంటూరులోనే దహన సంస్కారాలు చేయించాడు. గుంటూరులో తల్లి దగ్గరే ఉన్న 12ఏళ్ల కుమారుడు సుమన్ తల్లి చితికి నిప్పు అంటించారు.



నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

సిపిఎస్ రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి ఎన్‌జిఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం నల్ల బ్యాడ్జిలు ధరించి వైద్యశాల సిబ్బంది, ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న డిఎ, పిఆర్సి బకాయిలు, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ అన్నిటిని వెంటనే చెల్లించాలని కోరారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెఎసి చైర్మన్ జి కిరణ్ కుమార్, వైస్ చైర్మన్ టి రమేష్ బాబు, ఏడుకొండలు, రవికుమార్, అర్జున్ రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న తహశీల్దారు నాగరాజు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక హెచ్‌సి ప్రాథమిక పాఠశాల్లోని పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దారు వై నాగరాజు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. వెలుతురు కోసం మరో ట్యూబు లైట్, కరెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ రోజు వచ్చే సిబ్బందికి వసతులు కల్పించాలని హెచ్ఎంకు సూచించారు. మరుగుదొడ్లు, ర్యాంపులు ఉండే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రావి శ్రీనివాసరావు, తహశీల్దారు సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.



పారిశుద్య అవగాన సదస్సులో ఎంపిడిఒ రూతమ్మ

పారిశుధ్యంపై అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

పారిశుధ్య నిర్వహణపై పంచాయితీలకు మండల స్థాయి అవగాహనా సదస్సును ఐటిసి బంగారు భవిష్యత్తు, సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీఓ రుతుమ్మ, సెర్ప్ సంస్థ ఎపిసి నారాయణ మాట్లాడారు. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్‌డబ్ల్యూపిసిల నిర్వహణ, వ్యర్థాల సేకరణ, క్లాత్ మిత్రస్ జీతాలు, వినియోగ రుసుం వంటి విషయాల్లో పారిశుధ్య సంఘం, సర్పంచులకు పూర్తి అవగాహన కల్పించారు.

23 లోపు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పేరు విశ్వరాణి కోరారు. 24-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ, ఎంఈసి గ్రూపుల్లో చేరదలిచిన విద్యార్థినులు ఈనెల 23లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 10న ఉదయం 10 గంటలకు 5వ తరగతికి, మధ్యాహ్నం 2గంటలకు ఇంటర్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



పర్యావరణంపై వివరిస్తున్న స్రవంతి

పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సి బాధ్యత నేతరం విద్యార్థులపై ఉందని జాతీయ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి స్రవంతి అన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలను ఆమె శుక్రవారం సందర్శించారు. వాతావరణ కాలుష్యంతో ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. దీంతో ప్రజల్లో అనేక అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యావరణ విద్యా కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థికి మొక్కలు పెంచవలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో హోలీ క్రాస్, లిటిల్ ఏంజిల్స్, జెమ్స్ హై స్కూల్‌ను ఆమె సందర్శించారు. డిఇఒ కె నారాయణరావు సమావేశమైన ఆమె జిల్లాలో అమలౌతున్న పర్యావరణ అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంఈఓలు నిరంజన్, ప్రసాద్, గ్రీన్ కోర్ జిల్లా కన్వీనర్ పవని భానుచంద్రమూర్తి, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



సూపర్‌సిక్స్ పథకాలు వివరిస్తున్న టిడిపి నేతలు

చంద్రబాబుతోనే అభివృద్ధి

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానిక మొగారం తల్లి గుడి వద్ద నుండి బాబు షఉ్యరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ ప్రచార కార్యక్రమాన్ని ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపి అధినేత చంద్రబాబును సిఎంగా గెలిపించుకుంటేనే సాధ్యమని అన్నారు. అనగాని సత్యప్రసాద్‌ను ఎంఎల్ఎగా గెలిపించుకుని చంద్రబాబును సిఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళీధరరావు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఓగిబోయిన వెంకట్ యాదవ్, బొమ్మిడి రామకృష్ణ, జనసేన అధ్యక్షులు మైల నరేష్ యాదవ్, కొలసాని రాము, నాయుడు గోపి, దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్), ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, పిన్నిబోయిన చింతారావు యాదవ్, లంకే మీరయ్య, కన్నా మీరయ్య, ఖాదర్ బాబు, కొండేపు శ్రీను, ఇమ్రాన్, కీర్తి శ్రీను, పీతా సాయిబాబు, పండబోయిన కృష్ణ, నల్లపాటి యల్లయ్య, కూచిపూడి మోహనరావు, యేమినేని రమేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

ప్రజాశక్తి - రేపల్లె



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య శిబ్బంది

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలు ప్రజలు సద్వి నియోగం చేసు కోవాలని ఎంపీడీఒ కె శ్రీనివాసులురెడ్డి కోరారు. మండలంలోని చాట్రగడ్డ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష వైద్యశిభిరానని ఆయన శుక్రవారం పరిశీలించారు. సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి వైద్యపరీక్షలు అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య సురక్ష వంటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి మల్లికార్జునరావు, సర్పంచ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వైసిపిలోకి ఆహ్వానిస్తున్న అశోక్ బాబు

టిడిపి నుండి వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోనేటిపురం గ్రామం టిడిపికి చెందిన 25 కుటుంబాలు వైసిపి కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసిపి ఇన్చార్జి వరికుటి అశోక్ బాబు సమక్షంలో వైసిపిలో చేరారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వైసిపిలో పని చేయాలని నిశ్చయించుకున్నట్లు పేర్కొన్నారు. అశోక్ బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగన్‌ను సిఎం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోనేటిపురం వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సీటు కోసం దరకాస్తు చేస్తున్న బూరగ సుబ్బారావు

కాంగ్రెస్ సీటు కోసం దరఖాస్తు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ సీటు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బూరగ సుబ్బారావు విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో వివిధ మండలాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుబ్బారావు ప్రజలతో మమేకమవుతూ ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కనుమరుగైన కాంగ్రెస్‌కు పిసిసి బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో పూర్వ వైభవం వస్తుందన్నారు. రాష్ట్రంలో విభజన అనంతరం అధికారం చేపట్టిన ప్రాంతీయ పార్టీలు రెండు బిజెపి భజన చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారారని ఆరోపించారు. ప్రత్యేక హోదా కాంగ్రెస్ అధికారానికి వస్తేనే సాధ్యమని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర పౌరులపై ఉందన్నారు. తనకు అవకాశం ఇస్తే కాంగ్రెస్‌ను గెలిపిస్తానని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంట అంజిబాబు, వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావుతో కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ఉచిత దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి - వేటపాలెం

హెల్త్ కార్డుల ద్వారా ఉచిత దంత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఒ సిహెచ్ రుతమ్మ కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో రవితేజ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈహెచ్ఎస్, డబ్ల్యుజెహెచ్ఎస్ హెల్త్ కార్డులను వినియోగించుకొని దంతాలు సంరక్షించుకోవాలని అన్నారు. డాక్టర్ బి రవితేజ మాట్లాడుతూ తమ ఆస్పటల్లో ఉద్యోగులు, జర్నలిస్టులు, కార్మికులకు ఈఎస్ఐ ద్వారా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డెంటల్ సర్జన్ డాక్టర్లు ఎస్వి ప్రత్యూష, ఎస్ఎస్ మాన్ ఏంజెల్స్, పంచాయితీ కార్యదర్శులు ఎస్ రాజశేఖరరెడ్డి, పి శారద, కె శివలీల పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతులకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - సంతమాగులూరు



పరామర్శిస్తున్న తంగిరాల వెంకటేశ్వర్లు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో గత బుధవారం ఆటోను కారు ఢీకొన్న ఘటనలో మృతి చెందిన మార్పూరు లక్ష్మమ్మ (60)కి సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు నివాళి అర్పించారు. ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. లక్ష్మమ్మకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త రెండేళ్ల క్రితమే మృతి చెందాడు. అప్పటి నుండి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుల్లో ఆటోడ్రైవర్ షేక్ అబ్దుల్ అల్లాహు ఉన్నారు. అతని కుటుంబం, పిల్లలు భార్యకు ఆధారం కోల్పోయిందని అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించకుండా, కూలీలకు పనులు కల్పించక పోవడం వల్ల వ్యవసాయ కార్మికులు ఉపాధి కోసం దూరప్రాంతాలకు ఆటోలపై వెళుతూ ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల వలసలను నిరోధించేందుకు ఉపాధి హామీ చట్టం వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా పేదలకు ప్రభుత్వం గ్రామాల్లో ఉపాధి చూపించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేటగిరి మస్తాన్, కమలా దుర్గ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొప్పరం వలి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని డిఎస్పి మురళీకృష్ణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు స్థానిక రామశాస్త్రి కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. రహదారుల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. ఆటోలు ఓవర్ లోడింగు చేయవద్దని సూచించారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు తీసుకోవడం నేరమన్నారు. మైనర్ పిల్లలకు తమ వాహనాలు ఇవ్వటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరం అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేసేవారిపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. లైసెన్స్ లేనివారిని డ్రైవర్లుగా స్కూలు వ్యాన్లకు నియమించవద్దని చెప్పారు. అవగాహనతో వాహనాలు నడుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారిణి ప్రసన్నకుమారి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డిఎస్పి మురళీకృష్ణ

టిడిపి ప్రచారం అడ్డుకోవడం సిగ్గుచేటు

ప్రజాశక్తి - నిజాంపట్నం

బాబు షుఉరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆటంకం కలిగించడం సిగ్గుచేటని టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలో బాబు షుఉరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న క్రమంలో అడ్డగించేందుకు అరాచక వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రారంభంకు ముందుగా గ్రామదేవత మొగధారమ్మ తల్లి ఆలయంలో పూజ నిర్వహిస్తుండగా కొందరు తమని అడ్డకించి తమ ప్రాంతంలోకి రావొద్దు అంటూ గొడవలకు దిగడం దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. టీడీపీ, జనసేన కార్యకర్తలను భయాందోళనకు గురి చేసేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసిన టీడీపీ, జనసేన నాయకులు ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, రానున్న ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. జనసేన మండల అధ్యక్షుడు నరేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైసిపికి ఎవ్వరూ రాసివ్వలేదని, ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని కోరారు. జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, టీడీపీ మండల అధ్యక్షులు ఓగిబోయిన వెంకట్ యాదవ్, నాయుడు గోపి, దండుప్రోలు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, పిన్నిబోయిన చింతారావు యాదవ్, లంకే మీరయ్య, కన్నా మీరయ్య, ఖాదర్ బాబు, కొండేపు శ్రీను, ఇమ్రాన్, కీర్తి శ్రీను, పీతా సాయిబాబు, పండబోయిన కృష్ణ, నల్లపాటి యల్లయ్య, కూచిపూడి మోహనరావు, యేమినేని రమేష్ పాల్గొన్నారు.



టిడిపి ప్రచారాన్ని అడ్డుకున్న అరాచక వ్యక్తులు

కోర్టు తీర్పు వైసీపీకి చెంపపెట్టు

ప్రజాశక్తి - చీరాల

రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనకు హైకోర్టు అనుమతివ్వడం జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని టిడిపి ఇంచార్జ్ మద్దులూరి మాలకొండయ్య తనయుడు గౌరి అమర్నాథ్ అన్నారు. సినిమాకు కోర్టు అనుమతి ఇవ్వటంతో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడారు. రాజధాని ఫైల్స్ సినిమా అంటేనే సిఎంకు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. రైతులపై తీసిన సినిమాను అడ్డుకునే దీన స్థితికి దిగజారిన ప్రభుత్వం అన్నారు. సినిమాతో అమరావతిలో రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన దారుణాలు వెలుగులోకి వస్తాయనే భయం పట్టుకుందని అన్నారు. అమరావతి రైతుల త్యాగాలను, రాజధాని నిర్మాణాన్ని, రాష్ట్రాభివృద్ధిని ధ్వంసం చేసిన జగన్ 34వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవరూపం రాజధాని సినిమా అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపిని నిలబెట్టిన ఘనత జగన్ దేనని మండిపడ్డారు. సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షులు కౌతరపు జనార్ధన్, కొమ్మనబోయిన రజని, గంజి పురుషోత్తం, ధోని కనకరాజు, అనపర్తి రత్నబాబు, ఏరిపల్లి అప్పారావు, రసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశం లో మాట్లాడుతున్న గౌరి అమర్నాథ్



అవగాహన కల్పిస్తున్న తహశీల్దారు నిర్మలానంద బాబా

ఈవీఎం ఓటింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - కర్లపాలెం

ఈవిఎంలలో ఓటు వేయడంపై ఓటర్లు అవగాహన కలిగివుండాలని తహశీల్దారు నిర్మలానంద బాబా అన్నారు. ఇందిరానగర్ జడ్పి హైస్కూల్, ప్రాథమిక పాఠశాల్లో ఈవిఎంలలో ఓటు వేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈవిఎం బ్యాలెట్ యూనిట్‌లో ఓటు వేసిన అనంతరం వివి పాట్‌లో మీరు వేసిన ఓటు తాలూకు గుర్తు ఏడు సెకన్లు ఉంటుందని చెప్పి ఓటర్లకు చూపించారు. మాస్టర్ ట్రైనీస్ పిట్టు విజయబాస్కరరెడ్డి, ఎస్ వేణు మాధవ్, విఆర్ఓ పి రమేష్, బిఎల్ఒలు మోడీ శ్రీనివాసరావు, పి సాయి కృష్ణ, ఎన్ మౌనిక, కానిస్టేబుల్ డి రాకేష్ వర్మ పాల్గొన్నారు.



వైసీపీ నుండి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న వేగేశన నరేంద్ర వర్మ

వైసీపీ నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని సమ్మెటవారిపాలెం ఉపసర్పంచ్ పిట్టు వీరారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో 10మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో టిడిపిలో చేరారు. జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, మండల కన్వీనర్ ఏపూరి భూపతిరావు, మాజీ ఎంపిటిసి షేక్ బాజీ, ఉప సర్పంచ్ పటాన్, నాయకులు వసంతరెడ్డి, దాసు పాల్గొన్నారు.



బాబు షూరిటీ ప్రచారంలో టిడిపి నాయకులు

బాబు ష్యూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

బాబు షఉరిటీ, భవిష్యత్ గ్యారెంటీ పథకాలను టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. టిడిపి, జనసేన మినీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్నారు. మండలంలోని కావూరు, నడింపల్లి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పుష్పరాజు కుమారస్వామి, దివి రాంబాబు, గోగినేని వసుధ, కావూరు సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్, తాతాజీ, చుక్క కోటయ్య, మారిశెట్టి వెంకట వరప్రసాద్ పాల్గొన్నారు.

నేడు వెల్లటూరు పాఠశాలలో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జెడ్పి ఉన్నత పాఠశాల్లో నేడు సోషల్ స్టడీస్‌లో వివిధ అంశాలపై ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం కర్ర అరుణ్ కుమారి తెలిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ ఆధ్వర్యంలో భారత పార్లమెంటు, భట్టిప్రోలు బౌద్ధ స్తూపం, న్యాయ వ్యవస్థ, ఎర్రకోట, బ్యాంకింగ్, చంద్రయాన్3 వంటి నమూనాలతో విద్యార్థులు ఎగ్జిబిషన్లో ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. ఏపీ ఎస్ఎస్‌టిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఎగ్జిబిషన్ వీక్షించాలని కోరారు.

20న సిఎం జగన్ రాక

- ముఖ్యమంత్రి చేతులమీదుగా 'ఒంగోలు' లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ
- కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే బాలినేని వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఈ నెల 20న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలుకు వస్తున్నారని కలెక్టర్ దినేష్‌కుమార్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్ అగ్రహారం వద్ద జరుగుతున్న ఇళ్ల స్థలాల లేఅవుట్ పనులను ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి వారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతులుమీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. తరువాత డివిజన్‌ల వారీగా అర్హులకు పట్టాలు ఇస్తామని వివరించారు. గతంలో తాను పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తే టిడిపి నాయకులు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని, ఇప్పుడు కొంతమంది కూడా పట్టాలు ఇవ్వకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఈనెల 20న ముఖ్యమంత్రి చేతులు మీదుగా పట్టాలు ఇచ్చి తీరుతామన్నారు. భూ సేకరణలో తాను రైతుల నుంచి ఎకరానికి రూ.8లక్షలు డబ్బులు తీసుకున్నట్లు కొంతమంది ఆరోపణలు చేస్తూ, కోర్టులో పిల్ వేస్తున్నారని, ఆ ఆరోపణలు రుజువు చేస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ఇళ్ల స్థలాలకు భూములు ఇచ్చిన రైతులలో వైసిపి వాళ్లతో పాటు టిడిపి పార్టీకి చెందిన వారు కూడా ఉన్నారని, ఎవరినైనా విచారణ చేసి తాను ఒక్క రూపాయి అయినా రైతుల నుంచి తీసుకున్నట్లు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. తాను పోటీ చేయడం ఇష్టం లేకపోతే బహిరంగంగా చెబితే తప్పుకుంటానని, అంతేకానీ తన మీద అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన రూ.231 కోట్ల డబ్బులను భూములు ఇచ్చిన రైతుల అకౌంట్‌లలోకి ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతోందన్నారు.

సిఎం పర్యటన విజయవంతానికి కృషి

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో ఈనెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. నవరత్నాలు –పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన పేదలకు ఒంగోలు నగరంలోని మల్లేశ్వరపురం, ఎన్.అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న జగనన్న టౌన్ షిప్‌లలో ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి లతో కలసి అగ్రహారం ను సందర్శించి, అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ మల్లేశ్వరపురం అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో సుమారు 520 ఎకరాలు భూసేకరణకు ప్రతిపాదించగా ఇప్పటికే 460 ఎకరాలు భూసేకరణ ప్రక్రియ పూర్తయిందన్నారు. మల్లేశ్వరపురంలో ఏర్పాటు చేస్తున్న టౌన్ షిప్ లో స్టోన్ ప్లాంటేషన్, జంగిల్ క్లియరెన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో 21 కోట్లా 33 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు 22 వేల మంది కి ఇళ్ల పట్టాలతో పాటు యరజర్లలో ఇంటిపట్టాలు మంజూరుకు చేసిన మరో 15,800 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని ప్రతి డివిజన్ లో పరిశీలన చేసి పారదర్శకంగా అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, అదనపు ఎస్‌పి కె.నాగేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తుందని జెఎసి జిల్లా ఛైర్మన్, ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.శరత్ బాబు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ప్రగతి భవనం, జిల్లా పరిషత్ కార్యాలయం, రిమ్స్ ప్రభుత్వాసుపత్రి వద్ద జరిగిన నిరసనలో ఉద్యోగులు పాల్గొన్నారు. రిమ్స్ ఆసుపత్రి వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పట్టణ సంఘ అధ్యకులు మంజేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, ఆడిటి శాఖ నుంచి ఏడుకొండలు, సర్వే శాఖ నుంచి శివకుమార్, ఇరిగేషన్ డిపార్టెంట్ నుంచి షరీఫ్, ప్రసన్న, కిషోర్, సునీల్, వెటర్నరీ డిపార్ట్మెంట్ నుంచి రోజ్‌కుమార్, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం నాయకులు సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.


సూర్యవందనం చేస్తున్న విద్యార్థులు

ఉత్సాహంగా మహా సూర్య వందనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సుమారు 3 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో మహా సూర్య వందనం కార్యక్రమాన్ని శుక్రవారం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రారంభించారు. విద్యార్థులు 108 సార్లు సూర్య నమస్కారాలు ఏకధాటిగా సుమారు ఒక గంటా 40 నిమిషాలు చేశారని తెలిపారు.

నెల్లూరు నుంచి కోళ్లు కొనొద్దు..

- బర్డ్‌ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి -జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.బేబీరాణి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కోళ్ల ఫారం యజమానులు మరియు కోళ్ల పెంపకందారులు పక్క జిల్లా అయిన నెల్లూరు నుంచి కోళ్లను కొనుగోలు చేయడం గానీ, కోళ్ల దాణాను కొనుగోలు చేయడం గానీ నిషేధించినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.బేబీరాణి తెలిపారు. పక్క జిల్లా అయిన నెల్లూరు జిల్లాలోని పొదలకూరు మండలంలో కోళ్లలో బర్డ్‌ఫ్లూ వ్యాధి నిర్ధారణ కావడంతో ప్రకాశం జిల్లా అధికారులు


కోళ్ల ఫారం పరిశీలిస్తున్న బేబీరాణి

అప్రమత్తమయ్యారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.బేబీరాణి, జిల్లా వ్యాధి నిర్ధారణశాల ఉప సంచాలకులు డాక్టర్ యస్.కే. కాలేషా మద్దిపాడు మండలం, వెల్లం పల్లి గ్రామంలో ఉన్న సత్యనారాయణ రెడ్డి కోళ్ల ఫారాలను సందర్శించి.. వ్యాధి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. జిల్లాలో మొత్తం 8,33,500 కోళ్ల రైతుల వద్ద మరియు ఫారాలలో ఉన్నాయన్నారు. ఈ వ్యాధి కోళ్లకు సోకి, కోళ్ల నుంచి మనుషులలో ఊపిరితిత్తులకు సంబంధించిన రుగ్మతలను కలగజేస్తుందన్నారు. కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.